విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

సత్యనారాయణకు ముప్పాళ్ళ నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి: మాజీ కౌన్సిలర్, సీపీఐ సీనియర్ నాయకులు కీ.శే. కోట శ్రీరామమూర్తి అల్లుడు, కొత్తపేట నివాసి గాడిపర్తి సత్య నారాయణ సోమవారం రాత్రి స్వర్గస్తులైనారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, బత్తూరి మోహనరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కేంద్ర మంత్రి కుమారుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి: రైతుల ప్రాణాలు బలి గొన్న కేంద్ర సహాయ మంత్రి కొడుకుపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం మంగళగిరి పాత బస్టాండ్ కూడలి వద్ద ఏఐటీయూసీ, ఏపీ రైతు సంఘం, సీపీఐ నాయకులు బ్లాక్ డే నిరసన తెలియజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం రైతులంటే లెక్క లేని విధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారా యణ, రైతు సంఘం సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, బత్తూరి మోహనరావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, షేక్ మదీనా, బుర్ల శ్రీనివాసరావు, పంతగాని మరియదాసు, ఆళ్ళమూడి హనోక్ బాబు పాల్గొన్నారు.

కామ్రేడ్ వెంకటేశ్వరరావుకు నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి: నూతక్కి గ్రామంలోని కామ్రేడ్ తోట వెంకటేశ్వరరావు సంస్మరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. సీపీఐ నియోజ కవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హాజరై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వెంకటేశ్వరరావు నూతక్కి గ్రామ శాఖ అభివృద్ధిలో తోడ్పాటు అందించే వారిని, అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్ర మంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ముసునూరి సుహాస్, గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, షేక్ మదీనా, బుర్ల శ్రీనివాసరావు, మరియదాసు, ఆళ్ళమూడి హనోక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తెనాలి : మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. పట్టణం లోని అన్ని సచివాలయ పరిధిలోని ఏఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి హిమోగ్లోబిన్, బిపి, షుగర్ టెస్టులను నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి వారిని కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసి 5వ తేదీ నుంచి జరగబోవు నిర్దేశిత ప్రత్యేక శిబిరాల వద్దకు తీసుకువచ్చి స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ పోతల ఉషారాణి, యుయల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, వెంకటేశ్వరమ్మ, దాసరి విజయకుమారి, ముత్తెంశెట్టిపాలెం, గంగానమ్మపేట, సాలిపేట, గాంధీ నగర్, పాండురంగపేట, బాలాజీరావుపేట, చెంచుపేట, చినరావూరు సచివాలయాల వాలంటీర్లు, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

భువనేశ్వరికి రాజధాని రైతుల సంఘీభావం

విశాలాంధ్ర-తుళ్లూరు: చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి రాజధాని రైతులు సంఘీభావం తెలిపారు. రైతులు, మహిళలు, రైతు కూలీలు మంగళవారం ఉదయం రాజధాని గ్రామాల నుంచి ఉదయం బస్సుల్లో రాజమహేంద్రవరం బాట పట్టారు. భువనమ్మకు తోడుగా అంటూ వెళుతున్న రైతులు, మహిళలు,రైతు కూలీలకు వీరవల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బస్సు ముందుకు వెళ్లడానికి అనుమతి లేదని, పై అధికారుల నుంచి తమకు ఆదేశాలున్నాయని అన్నారు. తహాశీల్దార్ దగ్గర నుంచి అనుమతి తెచ్చుకోవాలని అనడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేమేమైనా తీవ్ర వాదులమా రాజధానికి భూములు ఇవ్వడమే మేము చేసిన నేరమా అని ప్రశ్నించారు. మేము కట్టే పన్నులతోనే జీతాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా భువనేశ్వరి దగ్గరకు వెళ్లి తీరుతామని భీష్మించారు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గడంతో రైతులు భువనేశ్వరి వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు.

టీడీపీ గెలుపును ఊహించే అక్రమ అరెస్టులు

విశాలాంధ్ర-పొన్నూరు : రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని వైసీపీ ఓటమిని గ్రహించి అక్రమ అరెస్టులను తెరలేపిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. మంగళవారం పొన్నూరులో ఎన్టీరంగా విగ్రహం వద్ద సామూహిక నిరసన దీక్షను ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల తెదేపా శ్రేణులు పాల్గొన్నారు. ప్రభుత్వ విధానాలపై వ్యతిరేక నినాదాలు చేశారు.

చిరు వ్యాపారులకు అండగా ఆర్కే

విశాలాంధ్ర-తాడేపల్లి : 6వ వార్డు సలాం సెంటర్‌కు చెందిన పబ్బ అంజయ్య టిఫిన్ బండి, 14వ వార్డుకు చెందిన తుమ్మరగోటి మరియమ్మ, కంచర్ల నాగేశ్వరరావు, ముగ్గురోడ్డు ప్రాంతానికి చెందిన బాలిపోగు శారమ్మ తోపుడు బండ్లు కావాలని కోరగా స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో తోపుడు బండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, వేముల అంజి, కొరగంటి ఉదయరాజు, బోయిలపల్లి రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు వెల్లలూరు పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-పొన్నూరు: తమిళనాడు రాష్ట్రం అన్నామలై యూనివర్సిటీలో ఈనెల 4 నుండి 9 వరకు జరిగే ప్రథమ ఆల్ ఇండియా నీలంబం ఫెడరేషన్ పోటీలకు పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామ పాఠశాల 9వ తరగతి విద్యార్థి బుర్రి దివ్య వసంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్ తెలిపారు. పోటీలకు ఎంపికైన విద్యార్థి బుర్రి దివ్య వసంత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుని డి సరళా దేవి, ఉపాధ్యాయులు ఎంఎం ఖుద్దుస్, గోకుల్ చంద్, కిషోర్ కుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ తరహాలో మరో ఉద్యమం తప్పదు: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఢిల్లీ ఉద్యమం తరహాలో మరొక ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో రైతు, కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఆనాడు జరిగిన ఢిల్లీ రైతు పోరాటంలో కార్మిక, కర్షక, ప్రజాసంఘాల ఐక్యతతో విజయం సాధించిందన్నారు. హామీలు ఇచ్చిన మోదీ ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్కింపూర్ కేర్ గ్రామంలో శాంతియుతంగా చేస్తున్న రైతుల ర్యాలీపై కేంద్రం హెూం శాఖ సహాయ మంత్రి కుమారుడు జీపుతో తొక్కించి ముగ్గురు రైతులను, ఒక జర్నలిస్టును హత్య చేశారని, దీనికి బాధ్యులైన నిందితుడికి శిక్ష పడలేదని తండ్రి బాధ్యత వహిస్తూ కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా బర్తరఫ్ చేయలేదని, మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా అందించలేదని, పోరాటంలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులను ఇప్పటికీ ఎత్తి వేయలేదని పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ మాట్లాడుతూ నల్ల చట్టాలు రద్దు చేసినప్పటికీ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా సబ్సిడీలు తగ్గించడం, మద్దతు ధర చట్టం చేయకపోవడం, నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక హక్కులను హరించుట, విద్యుత్ చార్జీలు పెంచి వ్యవసారంగానికి విద్యుత్ మీటర్లు పెట్టి పరిశ్రమలకు, గృహాలకు విపరీతంగా చార్జీలు పెంచడం, పెట్రో, డీజిల్, గ్యాస్ రేట్లు పెంచి ప్రజలపై భారాలు వేసి, దేశ ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, రైతు రక్షణ వేదిక నాయకులు, విశ్రాంతి సీనియర్ శాస్త్రవేత్త యన్.వేణుగోపాల్ రావు, జాతీయ రైతు కూలీ సంఘం కార్యదర్శి వేల్పూర్ నరసింహారావు, ఏరువాక రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పాటిబండ్ల కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, కిసాన్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బండారి శ్రీనివాసరావు, రైతు, కార్మిక నాయకులు పచ్చల శివాజీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏ.అరుణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ, రంగస్వామి, నలినీ కాంత్, కోటయ్య, బి.లక్ష్మణ రావు, రంగా, జె.చైతన్య, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపద తలసరి వినియోగం పెంచేలా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్య ఉత్పత్తులు పెంచడంతో పాటు మత్స్య సంపద తలసరి వినియోగాన్ని పెంచేలా ఫిష్ ఆంధ్ర బ్రాండ్‌తో రిటైల్ మార్కెట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మత్స్య శాఖ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మత్స్య శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద తలసరి వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పథకం క్రింద రాయితీపై రిటైల్ ఔట్ లెట్స్, ఆక్వా హబ్స్ ఏర్పాటుకు ఋణాలను మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 80 మినీ ఫిష్ వెండింగ్ యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందుబాటులో వుంచేందుకు మినీ ఫిష్ వెండింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అర్హత ఉన్న లబ్దిదారులతో దరఖాస్తు చేయించి ఏర్పాటుకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ మత్స్య శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లాలో మినీ ఫిష్ వెండింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి అందించిన 17 దరఖాస్తులను ఆమోదించి అనుమతి మంజూరు చేయడం జరిగింది. సమావేశంలో జిల్లా మత్స్య శాఖాధికారి గాలి దేముడు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ ఉమామహేశ్వర రావు, వ్యవసాయ శాఖ, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఇంటి వద్దకే వైద్య సేవలు చరిత్రాత్మకమని తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మం డల కేంద్రమైన ఫిరంగిపురం-3 సచివాలయానికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా బూటకపు మాటలతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. నేడు వైసీపీ పాలనలో పేద వాడికి కావల్సిన కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సదుపాయాలు ఇంటి వద్దకే సమకూర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని వివరించారు. 300మంది రోగులకు కంటి పరీక్షలు, వివిధ కరాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కావల్సిన మందులు కిట్‌ను అందజేయడం ప్రశంస నీయమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళ జోళ్ళు సురేష్‌కుమార్ ద్వారా పంపిణీ చేశారు. గర్భిణీలకు సౌష్టకాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి. షేక్.షహెలా నర్గీస్, జడ్పిటిసి దాసరి కత్రేణమ్మ, వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం, సర్పంచ్ మేడా బాబు, వైకాపా నాయకులు మార్పుల శివరామిరెడ్డి, పెరికల జేమ్స్, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, ఎంపిటిసి లక్ష్మయ్య, కాకి రామారావు, ఎంపిడివో దాసరి అనురాధ, ఇవోపిఆర్డి ఎంఎన్ఎల్ కుమారి, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు, ఐసిడియస్ సూపర్ వైజర్ హేమలత, వివిధ వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు, ఎఎన్‌యంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగవంతం, కాంట్రాక్టర్‌ల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు కాంట్రాక్టర్లతో మీట్ ది కమిషనర్ కార్యక్రమం చేపడుతున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో నగరంలోని కాంట్రాక్టర్లు తాము చేస్తున్న అభివృద్ధి పనుల్లో ఎదురవుతున్న సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత నగరంలో వర్క్ ఆర్డర్ పొంది, జరుగుతున్న పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకొని, పనుల్లో నాణ్యతా ప్రమాణాల్లో రాజీ లేకుండా నగరాభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రతి శుక్రవారం కాంట్రాక్టర్‌లు తమ సమస్యలని నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. పనులు పూర్తి అయిన వాటికి ఎంబుక్ చెక్ మెజర్మెంట్ వెంటనే రికార్డ్ చేసి, ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను ఏఈ స్థాయి నుండి ఎస్.ఈ. వరకు 3 రోజుల్లో క్లియర్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు డెడ్ లైన్ విధించామని స్పష్టం చేశారు. ఇక నుండి నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, అకౌంట్స్, ఆడిట్, కాంట్రాక్టర్లతో వాట్స్ అప్ గ్రూప్ ని ఏర్పాటు చేస్తున్నామని, గ్రూప్ లో ఎవరైనా ఆయా సమస్యలు పోస్ట్ చేయడం ద్వారా సంబందిత అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని, వాట్సప్ గ్రూప్ సమస్యల పరిష్కార సమన్వయకర్తగా ఉంటుందని తెలిపారు.

అమృత కలశ యాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మట్టి కలశాలను సేకరించి అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలను ఎంపిడివో దాసరి అనురాధ కోరారు. మట్టి కలశాలను సేకరించవల్సిన పంచాయతీ కార్యదర్సులు త్వరగా స్వీకరించి మండల పరిషత్ కార్యాలయానికి తీసుకురావాలని సూచించారు. దేశంలో ఎందరో అమర సైనికుల జ్ఞాపకార్థంగా మట్టి కలశాన్ని సేకరిస్తున్నామని గుర్తు చేశారు. సేకరించన మట్టి కలశాలన్ని గుంటూరు జిల్లా పరిష్‌త్‌కు తరలించడం జరుగుతుందన్నారు. మంగళవారం సేకరించిన మట్టి కలశాలను రెండు రోజుల్లో జిల్లాపరిషత్‌కు పంపించనున్నట్లు ఎంపిడివో చెప్పారు. మట్టి కలశాలు స్వీకరించిన వారిలో ఎంపిపి షేక్.షహెలా నర్గీస్‌తో ఇవోపిఆర్డి ఎంఎన్ఎల్.కుమారి, కార్యదర్సులు, తదితరులు పాల్గొన్నారు.

విలక్షణ రాజకీయం అప్పిరెడ్డి సొంతం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విలక్షణ రాజకీయం, విశిష్ట వ్యక్తిత్వం ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి సొంతమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ వ్యాఖ్యానించారు. అప్పిరెడ్డి పుట్టినరోజు వారోత్సవాలలో భాగంగా ఏఆర్ యూర్ యూత్ నేతలు ఆజం మాలిక్, చల్లా కోటిల ఆధ్వర్యంలో మంగళవారం కోబాల్డుపేటలో అన్నదాన కార్యక్రమం, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో చీరల పంపిణీ, మహిళా విభాగం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గనిక ఝాన్సీ ఆధ్వర్యంలో జీజీహెచ్ వద్ద రోగులకు పండ్లు పంపిణీ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో శ్రీనగర్‌లో మాతృశ్రీ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో ప్రతి ఒక్కరూ బాగుండాలనే భావన అధికంగా గల నాయకుడు అప్పిరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, గుంటూరు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నూనె ఉమామహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు బూసి రాజలత, జగన్ కోటి, మాదాసు భాగ్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు 27శాతం 'ఐఆర్' ప్రకటించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు 11వ వేతన సంఘం నందు 27శాతం ఇంటీరియల్ రిలీఫ్(ఐఆర్) ఇచ్చారని, అయితే జులై 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ మూడు నెలల ఎరియర్ జీపీఎఫ్‌కు జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఏపీ జీఈఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి జీతంతో పాటు 12వ వేతన సవరణ సంఘంలో కూడా 27శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్‌బాబు, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, కార్యదర్శి కనకారావు తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి సేవలు ప్రశంసనీయం: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎస్టీయూ సీనియర్ నాయకులు స్వర్గీయ శ్యామల సుబ్బారెడ్డి సేవలు ప్రశంసనీయమని ఎస్టీయూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సీ.హెచ్.జోసఫ్ సుధీర్ బాబు కొనియాడారు. ఎస్టీయూ భవన్ గుంటూరు నందు స్వర్గీయ శ్యామల సుబ్బారెడ్డి సంస్మరణ సభ జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన జరిగినది. సుధీర్ బాబు మాట్లాడుతూ సుబ్బారెడ్డి విద్యా రంగంలో తన కర్తవ్యాన్ని అంకితభావంతో నిర్వహించి, విద్యార్థులకు మెరుగైన బోధనతో పాటు వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు. వారి మరణానికి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు పెదబాబు మాట్లా డుతూ విద్యారంగ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషించారని, ఉపాధ్యాయ ఉద్యమ రంగంలో, ఎస్టీయూ నిర్మాణానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తీవ్ర కృషి చేశారని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.సుబ్బారెడ్డి మాట్లాడుతూ సుబ్బారెడ్డి ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకిత భావంతో పని చేశారని, ఉపాధ్యాయ ఉద్యమ సమయంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని ఇటువంటి నాయకున్ని మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి చక్కా వెంక టేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్లు కె శ్రీనివాసరావు, యం.పి. సుబ్బారావు, వై వీరేంద్ర ప్రసాద్, జిల్లా హెడ్ క్వార్టర్ సెక్రటరీ వై. శ్యాం బాబు, ఫిరంగిపురం మండల అధ్యక్షులు పి. ప్రసాద్, సీనియర్ నాయకులు పి రవికాంత్, పి సుందర రావు, యం. శ్రీనివాసరావు, సయ్యద్ జహంగీర్, జయచంద్ర, ఎం.విజయ కుమార్, నగర బాధ్యులు రమేష్ నాయక్, సుందర్ పాల్గొన్నారు.

ప్రేక్షకులను ఆలోచింపజేసిన ఆటపాట

విశాలాంధ్ర, తెనాలి : వైజ్ఞానిక రంగం వినోదానికి కాదు విజ్ఞానానికేనన్న ధ్యేయంతో తెలంగాణా ప్రజానాట్యమండలి బృందం సోమవారం తెనాలి- దావులూరులో తమ ఆటపాటలతో ప్రజలను ఉర్రూతలూగింపజేశారు. గద్దర్‌కు నివాళి సందర్భంగా తెలంగాణా ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి, ఇప్టా జాతీయ కార్యదర్శి పల్లె నరసింహం బృందం "ప్రజానాట్యమండలి ప్రతి గుండె ప్రతిధ్వని" టైటిల్ సాంగ్‌తో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రమజీవులు చైతన్యవంతులు కావాలని, సమ సమాజ నిర్మాణమే ధ్యేయమని అంటూ నృత్యరీతుల్లో గానం చేశారు. దేశంలో ప్రపంచంలో ఆర్థిక రాజకీయంగా ప్రజల్లో మార్పు అవసరమని ప్రేక్షకులకు పిలుపు నిచ్చారు. భేదాలకు తావు లేకుండా జీవనం చేయాలని ప్రబోధ గీతాలు గానం చేశారు. పేద ప్రజల గోడు తెలియని ప్రభుత్వాలు తమ అధికారం, మతాల పేరిట మారణ హోమం సృష్టిస్తున్నారని వాటికి ఎదురీది ప్రజలు ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలని ప్రజలకు హితబోధ చేశారు. ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలను ఎదుర్కొవాలని సుపరిపాలన లక్ష్యంగా సమసమాజ నిర్మాణం జరగాలని లక్ష్యంతో ప్రజలు ముందుకు సాగాలని, వారి ఆటపాటల ద్వారా ప్రజలను ఆలోచింపజేశారు.

మోదీ హటావో దేశ్ బచావో..

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకానిలో ఏఐటీయూసీ, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి పుప్పాల సత్య నారాయన, జిల్లా సిఐటియు కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. 44 కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు కోడ్‌లుగా సవరించి కార్మిక హక్కులు హరిస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోదీ విధానాన్ని నిరసిస్తూ కార్మికులు కర్షకులు సంయుక్తంగా మోదీ హటావో దేశ్ బచావో నినాదాలు చేశారు. అగ్రిగోల్డ్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్, ఆర్ బాబురావు, సిహెచ్ విజయలక్ష్మి, కోటిపల్లి సత్యనారాయణ, వి శివయ్య, నీలాంబరం, బాబురావు, బాలయ్య, మోహన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడికొండ: గత ఏడాది ఉత్తరప్రదేశ్‌లోని లకింపూర్లో జరిగిన ఘటనను నిరసిస్తూ మంగళవారం రైతు సంఘాల ఆధ్వర్యంలో తాడికొండలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న ముగ్గురు రైతుల విలేఖరి మృతికి కారణమైన కేంద్రమంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించాలని నినాదాలు చేశారు. మోదీ ప్రభుత్వం విధానాలకు చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి మోదీ ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు ఇమ్మడి రామారావు, కనకాల పూర్ణచంద్రరావు, బాణావత్ భద్రయ్య, చింతల భాస్కరరావు, సిపిఐ తాడికొండ ఏరియా కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు, మద్దుల చెంచయ్య పాల్గొన్నారు.

తాడేపల్లి: ఉండవల్లి సెంటర్‌లో లఖింపూర్ కేరి ఘటనకు నిరసనగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే పాటించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివ రామకృష్ణయ్య, కాజా వెంకటేశ్వరరావు, మోదుగుల శ్రీనివాసరెడ్డి, యం.పకీరయ్య, గౌరుబోయిన నాగేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: ప్రతిపాడు స్థానిక అంబేద్కర్ సెంటర్లో అఖిలపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కుర్రి సుబ్బారెడ్డి, మాజీ జడ్పిటిసి దక్కుమల్ల భాగ్య రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ రైతు సంఘం నాయకులు సుబ్బారావు, సీపీఐ ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వరరావు, సహాయ కార్యదర్శి అంజిబాబు, సీపీఐ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పొన్నూరు: రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని గత ఏడాది ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖింపూర్ కేర్ ప్రాంతంలో ఉద్యమం చేపడుతున్న రైతులను కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు తన కారుతో దారుణంగా ఢీ కొట్టి నలుగురి రైతుల ప్రాణాలను తీసి ఏడాది కావస్తున్న మంత్రి కుమారుడు పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అందుకు నిరసనగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు 'బ్లాక్ డే' ను ప్రకటించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్లో ఏఐటియుసి నేతృత్వంలో కార్మిక, రైతు సంఘాలు సంఘీభావ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరెటి రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఏడాది కావస్తున్న రైతుల ప్రాణాలను బలిగొన్న మంత్రి కుమారుడిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ను వెంటనే సస్పెండ్ చేయాలని తన కుమారుడిపై మరణశిక్ష విధించాలని అయన డిమాండ్ చేశారు. అలానే తీసే వ్యాప్తంగా కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమంలో నినాదాలు చేశారు. కార్మిక సంఘాల నాయకులు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుమ్మడి రోశయ్య, మిక్కిలి బాబురావు, ఏఐటియుసి సభ్యులు నాగరాజు, సుబ్బయ్య, వీర రాఘవులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు: బ్లాక్ డే కార్యక్రమంలో భాగంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మేడికొండూరు మండల కేంద్రం వద్ద నిరసన ప్రదర్శన చేసి ఎమ్మార్వో శ్రీనివాస శాస్త్రికి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ, సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్ ఎంభాష, యన్ శివ మోహన్, పోక అమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైన్ లాంగ్వేజ్ వ్యక్తులను సమానంగా గౌరవించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో 'అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ (మూగ, సైగలు)దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్, డిఫరెంట్లీ ఎబుల్డ్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అనంతరం కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు మాట్లాడుతూ సమాజంలో సైన్ లాంగ్వేజ్ వ్యక్తులను మనతో సమానంగా గౌరవించాలని కోరారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.సువార్త, జిల్లా అధ్యక్షులు ఎస్.చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులకు వలంటీర్లను దూరంగా ఉంచాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో ఎన్నికల విధులకు వలంటీర్లను వినియోగించరాదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఛీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందించారు. స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ మాజీ హైకోర్టు న్యాయమూర్తి జి.భవాని ప్రసాద్ నేతృత్వంలో ఏర్పడి కృషి చేస్తుందని తెలిపారు. ఓటర్ల జాబితాలో లక్షలాది ఓట్లు తారు మారు అవుతున్నాయని, బోగస్ ఓట్లు తొలగించి అర్హులైన వారిని ఓటర్లుగా చేర్చుకోవడానికి ప్రత్యేక కృషి జరగాలని కోరారు. ఈ బాధ్యతలను నిర్వర్తించడానికి ఎలాంటి ఎన్నికల అనుభవం లేని వార్డ్ సచివాలయ సిబ్బందిని వినియోగించు కోవడం, వారితో వలంటీర్లు కలిసి పని చేయడం వలన స్వేచ్ఛాయుత ఎన్నికలకు అవరోధాలు కలుగుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాలోని లోపాలను సరిచేసే ప్రక్రియలో ఎంతో అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయు లను వినియోగించుకోవాలని ఏకె మీనాకు తెలిపారు. అధికార పార్టీ కార్యకర్తలుగా పని చేస్తున్న వలంటీర్లను ఎలాంటి పరిస్థితులలో ఎన్నికల విధులు కేటాయించవద్దని ఎన్నికల కమీషన్ పేర్కొన్నప్పటికీ అనేకచోట్ల సచివాలయ సిబ్బందితో పాటు, అధికార పార్టీ నేతలతో కలిసి వలంటీర్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో నెలరోజుల పాటు వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి పని చేయబోతున్నారని, ఇది ప్రభుత్వ కార్యక్రమమా? పార్టీ కార్యక్రమమా ? అనే అనుమానాలను రేకెత్తిస్తుందన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి : నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు 20వ రోజుకు చేరుకున్నాయి. "బాబుతో-నేను"పేరుతో నియోజవర్గ రెడ్డి సామాజికవర్గం ఆధ్వర్యంలో మంగళవారం దీక్షలు చేపట్టారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. బాబుతో నేను సైతం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంగళగిరి నియోజకవర్గ కాపుదళం నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ ప్రజలను వేడుకుని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. నిరసన దీక్షలో కూర్చున్న వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షులు బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరు సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **GRANDHI RAMESH BABU** (Old Name), S/o. **GRANDHI VITHAL RAO**, R/o. D.No.2-40, Panchayithi Office Road, Nallapadu, Guntur - 522005, Guntur District, Andhra Pradesh, have changed my name to **GRANDHI RAMESH.** Hereafter my name is known as **GRANDHI RAMESH**.

CHANGE OF NAME

I, **SHAIK NAZIA BANU** (Old Name), W/o. **SHAIK YOUSUF**, R/o. D.No.26-20-64/4, 8th Lane, Sivaram Nagar, Chuttugunta, Guntur - 522004, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHAIK NAZIYA BANU**. Hereafter my name is known as **SHAIK NAZIYA BANU**.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

షాపులకు సీసీ కెమెరాలు తప్పనిసరి

విశాలాంధ్ర-వినుకొండ: వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ సాంబ శివరావు సూచించారు. పట్టణం ఏనుగుపాలెం రోడ్డు నందు మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్‌లో ఒక్క షాపులో కూడా సీసీ కెమెరాలు లేవని గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులకు సీసీ కెమెరాలు వల్ల వాహనాలు పోయిన, దొంగతనాలు, కొట్లాటలు జరిగినపుడు రికార్డు అవుతుందని, నేరాలు నివారించడంలో సహాయపడుతుందని తెలిపారు. వ్యాపారస్తులు కూడా సీసీ కెమెరాలు పెట్టుకుంటామని పోలీసు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిర్బంధ పాలన

విశాలాంధ్ర-అమరావతి: రాష్ట్రంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తుందని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 9వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా కొమ్మాలపాటి సంకెళ్ళతో నిరసన దీక్ష చేపట్టారు. వైసీపీ మంత్రులు ప్రతిపక్ష నేతను అసభ్య పదజాలంతో బూతులు తిడుతుంటే వారిపై ఎటువంటి కేసులో ఉండవు కానీ టీడీపీ నాయకులు మంత్రులను విమర్శిస్తే పోలీసులను అడ్డుపెట్టుకొని వారిపై కేసులు పెడుతూ వేధిస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని ఒక తీవ్రవాది లా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యం.విష్ణు, కె.వసంతరావు, ఎస్.కె.జానిబి, వేంకటేశ్వర్లు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ ప్రచురణల రాష్ట్ర కన్వీనర్‌గా బుజ్జిబాబు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జన విజ్ఞాన వేదిక ప్రచరణల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా దార్ల బుజ్జిబాబు నియమితులయ్యారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డా.గేయానంద్ వీరిని ఎంపిక చేసారు. ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. బుజ్జిబాబు ప్రస్తుతం జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్య దర్శిగా వున్నారు. అదనంగా రాష్ట్ర ప్రచురణలు బాధ్యత కూడా చేపట్టడం విశేషం.

సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరులో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాన్ని విడనాడాలని లేని పక్షాన దేశవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రసాదు, వెంకటేశ్వరావు, శేఖర్, కోటేశ్వరరావు , సిహెచ్ పానయ్య, దొడ్డరాజు, ముసుగు లక్ష్మయ్య, వసంతరావు, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

బాబు అరెస్టుకు నిరసనగా పోస్టు కార్డు ఉద్యమం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్తెనపల్లి మండల పరిధిలోని పణిదం గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి, సత్తెనపల్లి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ ఆదేశానుసారం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో "బాబుతో నేను" అనే కార్యక్రమంలో భాగంగా పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిమ్మగడ్డ పూర్ణయ్య, మాజీ పీఏసీ ఛైర్మన్ నిమ్మగడ్డ సుబ్బారావు, మండల కన్వీనర్ నిమ్మగడ్డ శివప్రసాద్, కోటా కాళిదాసు, పేరం హరికృష్ణ, రావూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదులో మొదటి స్థానం

విశాలాంధ్ర-దుర్గి: ఈ-పంట ఈకేవైసీ నమోదులో వెనుకబడిన దుర్గి మండలం మంగళవారం నాటికి జిల్లాలో మొదటి స్థానంలోకి వచ్చిందని మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ సీజన్లో మండలములో ప్రత్తి-10,887ఎ, కంది-9,287ఎ, మిరప-5,972ఎ, వరి-110ఎ, ఇతర పంటలు-662 మొత్తం 26,876 ఎకరాలు పంట సాగు చేయగా, వాటిలో ఇప్పటి వరకు 18వేల ఎకరాలకు ఈ పంట నమోదు చేశారు. వాటిలో 10,040 ఎకరాలకు ఈకేవైసీ వేసి జిల్లాలో దుర్గి మండలం ముందంజలోకి వచ్చింది. పంట సాగు విస్తీర్ణంలో కూడా దుర్గి మండలం జిల్లాలోనే మొదటి స్థానంలోనే ఉందని ఆయన విశాలాంధ్రకు తెలిపారు.

అమ్మవారి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని శ్రీ పాత పాటమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచకులకు, స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఫౌండేషన్ కృషి ఎనలేనిదని వెంకటరమణ పారా బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్స్ గరిణె వెంకట మల్లికార్జున రావు, మాశెట్టి శ్రీనివాసరావు, మాశెట్టి సుదర్శన్, మాశెట్టి శివకుమార్ అన్నారు.మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం, గరిణె అమర లక్ష్మీనారాయణ, గుండా వెంకట సత్యనారాయణ, భవనారి సతీష్, ఉపాధ్యక్షులు బండి రవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య సేవలు

విశాలాంధ్ర-బెల్లంకొండ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 322 మందికి వైద్య సేవలు అందించినట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని మన్నె సుల్తాన్‌పాలెం గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచి దారం వెంకట నరసమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనరల్ సర్జన్ రాజేష్, స్త్రీ ప్రసూతి వైద్యురాలు అనిలా రెడ్డి, జనరల్ ఫిజీషియన్ సాయి కృష్ణ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ కె.వి కోటేశ్వరరావులు 322 మందికి వైద్య సేవలు అందించారు. ఐసిడిఎస్ వారు ఈ క్యాంపు నందు పౌష్టికాహార పదార్ధములను స్టాల్‌లో ఏర్పాటు చేశారు. చంద్రాజుపాలెం పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సేవలు అందించారు.

వామపక్షాల ఆధ్వర్యంలో బ్లాక్ డే

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. 2021 అక్టోబర్ 3న లఖింపూర్ ఖేరీలో రైతుల హత్యా కాండలో ప్రధాన కుట్రదారైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తెనీని తక్షణమే పదవి నుంచి తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా మంగళవారం బ్లాక్ డే నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యల సంయుక్త వేదిక పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఆర్‌టీ సెంటర్‌లో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లఖింపూర్ ఖేరి దాడిలో నలుగురు రైతులు చనిపోవడం వెనుక మంత్రి ఆయన కుమారుడు ఆశిష్ మిశ్రా పాత్ర వుందని, వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ జరిగిన ఐక్య రైతు ఆందోళనను అణచివేయడానికి బీజేపీ పన్నిన కుట్ర అని ఆరోపించారు. గత రెండేళ్లలో ప్రధాని మోడీ అజయ్ మిశ్రాను డిస్మిస్ చేయడం కానీ, రాజీనామా చేయాలని కోరడం గానీ జరగలేదన్నారు. ఎఫ్ఐఆర్‌లో మంత్రి పేరు వున్నప్పటికీ ప్రధాని ఆయనను రక్షిస్తున్నారని విమర్శించారు. సుప్రీం జోక్యం తర్వాతనే యుపి ప్రభుత్వం ఆశిష్ మిశ్రాను, ఇతర నింది తులను అదుపులోకి తీసుకుందని, వారితో పాటూ అమాయకులైన రైతులను కూడా అరెస్టు చేశారని తెలిపారు. ప్రజాస్వామ్య రీతిలో ఉద్యమాలు జరుపుతున్న వారిపై జరిగే అణచివేత, దాడులకు నిరసనగా బ్లాక్‌డే పాటిస్తున్నట్లు వివరించారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అను కూల, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని, చారిత్రక రైతు పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, సీపీఎం రైతు సంఘ నాయకుడు బొల్లు శంకరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి లలితకుమారి, నాయకులు నాయుడు శివ, బొంత భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ, మున్సిపల్ కార్మి కసంఘం నాయకులు యోగయ్య, సీపీఎం నాయకులు సాతులూరి బాబురావు, విల్సన్, రాజశేఖర్, లూథర్, టి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయాన్ని, ధర్మాన్ని జైల్లో పెట్టిన అరాచక ప్రభుత్వం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: వేలాదిమంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగ, ఉపాధి అందించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అరాచక ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయటం న్యాయాన్ని, ధర్మాన్ని జైల్లో పెట్టడమేనని జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలో వినుకొండ మండల టీడీపీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 21వ రోజు చేరుకున్నాయి. ముఖ్య అతిథిగా జీవి ఆంజనేయులు హాజరై దీక్షలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబును సైకో ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. నిజాయితీ కలిగిన చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. 20 రోజులు గడుస్తున్న వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై ఎటువంటి ఆధారాలు చూపలేకపోయారన్నారు. చంద్రబాబును విమర్శిస్తున్న ఎమ్మెల్యే బొల్లా దమ్ముంటే నిరూపించాలని జీవి సవాల్ విసిరారు. నాలుగున్నరేళ్ల పాలనలో నియోజకవర్గాన్ని దోచుకోవటం కోట్లు దాచుకోవడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్యే అభివృద్ధిని ప్రతిపక్షం అడ్డుకుంటుందని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని ప్రభుత్వ, పట్టా భూములను కూడా ఆక్రమిస్తే అర్హులైన బాధితులు న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తే ప్రతిపక్షంపై బురద చల్లటం సిగ్గుచేటన్నారు. భూ రక్ష, ప్రభుత్వ చుక్కలు, అసైన్డ్ భూముల రెగ్యులేషన్, భూ హక్కు పథకం బొల్లా బ్రహ్మనాయుడు లాంటి భూ కబ్జాదారులకు వరంగా మారిందని విమర్శించారు. వినుకొండ చుట్టూ వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎమ్మెల్యే దురాక్రమణకు పాల్పడ్డారని, బ్రాహ్మణపల్లి రెవెన్యూ జాలలపాలెం వద్ద 175 ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, తిమ్మాయపాలెం రెవిన్యూలో మరో 100 ఎకరాలు, నియోజకవర్గంలో వేల ఎకరాలు వైసీపీ నాయకులు దురాక్రమణకు పాల్పడ్డారని విమర్శించారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమని, అధికారంలోకి రాగానే వందల ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగించి పేదలకు పంచుతామని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా గంట కొట్టి నిరసన తెలియజేస్తే సైకో ప్రభుత్వం టిడిపి సీనియర్ నేత మాజీ మంత్రి సత్యనారాయణమూర్తిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండలం టిడిపి నాయకులు మక్కెన కొండలు, ముత్తినేని ఏడుకొం డలు, కానాల వెంకటేశ్వర రెడ్డి, మదల చిరంజీవి, వీరగంధం సుబ్బారావు, వీరగంధం ఆనంద్, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, భూక్యా మంత్రు నాయక్, కర్నాటి వెంకట రెడ్డి, మొగిలి వెంకట్రావు, చల్ల ప్రసాద్ కామసాని పోలయ్య, బోడేపూడి గోవిందరాజులు, పాలడుగు వెంకటేశ్వర్లు, ఎర్రంరెడ్డి అంజి రెడ్డి, వీరగంధం సుబ్బయ్య, కర్లకుంట వెంకట నరసయ్య, వీరగంధం ప్రశాంత్, పల్లపు వెంకటేశ్వర్లు, దవులూరి మునేయ్య పలువురు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-నరసరావుపేట: ధైర్యానికే ధైర్యం లాంటి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిన సీఎం జగన్ వెకిలి నవ్వు చూడలేక జనాలు సచ్చిపోతున్నారని, చంద్రబాబు చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారని, ఈ అరాచక పాలన ఇంకా 6నెలలే అని గుర్తుంచుకోవాలని టిడిపి ఇంచార్జ్ డాక్టర్ అరవింద బాబు అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నరసరావుపేటలో టిడిపి శ్రేణులు 21వ రోజు రిలే దీక్షలలో పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పగ ప్రతికారాలకు రాష్ట్రాన్ని బలి చేశాడని, జగన్ కక్ష సాధింపునకు ప్రజలనే బలి పెట్టాడు దీనికి ప్రజలే ఓటుతో తగ్గిన గుణపాఠం చెప్తారని అన్నారు. అనంతరం అరవింద బాబు రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, మననే షరీఫ్, కొట్ట కిరణ్, కుమ్మెత్త కోటిరెడ్డి, వాసిరెడ్డి రవి, రావెళ్ల పెదనాగేశ్వరవు , మాబు, కొల్లి వెంకటేశ్వర్లు దీక్షలో కూర్చున్న మహాశక్తి మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

హైస్కూల్‌కు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటాల జడ్పీ ఉన్నత పాఠశాలకు తక్షణమే స్థలం కేటాయించాలని తహశీల్దార్ పుల్లారావును పల్నాడు జిల్లా జెసీ శ్యాంప్రసాద్ ఆదేశించారు. మంగళవారం రాత్రి రెంటాలలో పర్యటించారు. ఐదేళ్ల క్రితం ప్రభుత్వ స్థలం 2.83 ఎకరాలు కేటాయిస్తూ రెవెన్యూ అధికారులు నిర్ణయించినా ఆస్థలంలో ఉన్న అక్రమదారులు కోర్టులో కేసు వేసినట్లు తహశీల్దార్ పుల్లారావు వివరించారు. దాతల సహాయంతోనైనా త్వరగా స్థలం సేకరణ చేసి గ్రామానికి దగ్గరలో ఉండేలా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. మిట్టగుడిపాడు రీ సర్వే పనులు త్వరగా పూర్తి కావాలని సిబ్బందిని నిర్దేశించారు. తహశీల్దార్ పుల్లారావు, విఆర్‌ఓ నాసరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగర్‌బాబు, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, నవులూరి చెన్నారెడ్డి, సిద్దవటం మల్లారెడ్డి, అధికారులు ఉన్నారు.

ప్రజలందరికీ ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-శావల్యాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు శ్రీరామరక్షగా నిలుస్తోందని, ప్రజల గడప వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పదార్థాలను పరిశీలించారు. అనంతరం జగనన్న భూ రక్ష పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి వైద్యం ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయ పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు గుత్తా కోటేశ్వరావు, స్వర్ణాల వెంకటరావు, తుమాటి కబ్బారావు, నాగులపాటి శ్రీనివాసరావు, సూరాభత్తున కృష్ణారావు, ఆలపాటి సాంబశివరావు, తాసిల్దార్ షేక్ జాన్ సైదులు ఎంపీడీవో పేరు మీద సీతారామయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న రీలే నిరాహారదక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. దీక్షలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఏలినేడి రామస్వామి అతుకురి నాగేశ్వరరావు తుమ్మల ఏడుకొండలు పోతు గంటి రామకోటేశ్వరరావు నరసింహారావుమామిడి వెంకటేశ్వరరావు మారేళ్ల స్వామి టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

బీడు భూములు సస్యశ్యామలం చేసుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సీజన్‌లో పల్నాడు జిల్లాలో 48 శాతం మాత్రమే రైతులు పంటలు సాగు చేస్తున్నారని, రబీలో కంది, మొక్కజొన్న, పెసర, శనగ పంటలు రైతులు సాగు చేస్తున్నారని, బీడు భూముల్లో పొలం దున్నకుండ డౌట్ ప్రూఫ్ మోడల్‌లో ప్రకృతి వ్యవసాయ విధానంలో మూడు అడుగుల దూరంలో ఒక అడుగు వెడల్పుతో గుంటలు తీసి ఆముదం, కంది, బంతి,సజ్జ, అనుములు, అలసందలు, వంటి పంటలు రైతులు సాగు చేస్తే బీడు భూములు సస్యశ్యామలంగ మారుతాయని స్టేట్ కన్సల్టెంట్ కె. రామచంద్రం అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందిపై సమీక్ష సమావేశం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే .అమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. రీజనల్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది వారి యొక్క సొంత పొలంతో పాటు కాంపెట్ బ్లాక్ 5 నుండి 10 ఎకరాలు విస్తీర్ణంలో ఎటువంటి రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో పంటను సాగు చేసే విధంగా క్యాడర్ చూడాలని, ప్రధాన పంటతో పాటు అంతర పంటలు రక్షక పంటలు వేయించాలని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మాట్లాడుతూ రైతులు వారి భూముల్లో రసాయనాలు విచ్చలవిడిగా వాడటం వలన భూమి సార్వంతం కోల్పోయి పంట దిగుబడులు తగ్గి రైతులు అప్పుల బాధల్లో కురుకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం ప్రేమ్‌రాజ్, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ లక్ష్మి, ఎన్ ఎఫ్ఏలు అప్పలరాజు, సౌజన్య, నందకుమార్, భవానీ రాజ్, సైదయ్య, మేరీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : కార్మిక చట్టా లను సక్రమంగా అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణ పురం స్థూపం సెంటర్‌లో కార్మికులు రైతుల సమన్వయ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో మొన్న నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేశారని అన్నారు. నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు చేయాలని అన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్.హుస్సేన్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో సంవత్సరం పాటు నిరసన కార్యక్రమాలు చేశారని, వారిపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మండల కార్యదర్శి కె.వెంకటరావు, బుర్రి కృష్ణారెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బత్తి నాగేశ్వరరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, టి శ్రీరాములు, ఎం సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నాలుగున్నరేళ్ల కాలంలో ప్రజలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అన్న' కార్యక్రమంపై పెదకూరపాడులో జరిగిన మండల స్థాయి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. సదస్సులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే ప్రచారంపై చిత్రీకరించిన షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటి ప్రచారం ఎలా నిర్వహించాలో వీడియో రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, అనిల్ కుమార్, నూతలపాటి వెంకటశివరావు, షేక్ మస్తాన్ షరీఫ్, వైసీపీ భాష, బాజీ, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల హక్కుల గొంతుక ప్రసన్న

విశాలాంధ్ర-నాదెండ్ల : ప్రజా కళాకారుడు, రంగం సాంస్కృతిక వేదిక రాష్ట్ర నాయకులు, మహాకవి గుర్రం జాషువా కల్చరల్ అసోసియేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా బాధ్యులు అమరజీవి దావులూరి ప్రసన్న కుమార్ సంతాప సభ చిలకలూరిపేట నియోజకవర్గం లోని మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో మంగళవారం జరిగింది. కొద్ది రోజుల క్రితం అద్దంకి వద్ద రోడ్డు ప్రమాదంలో ప్రసన్న మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసన్న సంతాప సభలో సీపీఐ నాయకులు బొంతా భగత్ సింగ్ పాల్గొని ప్రసన్న చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడై ప్రజలలో చైతన్యం నింపేందుకు ప్రజా నాట్యమండలిలో చేరి కాలికి గజ్జెకట్టి, భుజాన గొంగడేసి, పంచకట్టి, డప్పు కొట్టి నిద్రావస్థలో ఉన్నటువంటి అణగారిన వర్గాల హక్కుల గొంతుక అయినటువంటి ప్రసన్న మరణం ప్రజా ఉద్యమాలకు, సాంస్కృతిక రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రంగం సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ ప్రజా కళాకారులు రామకూరి రాజేష్, మహాకవి గుర్రం జాషువా కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రంగం సాంస్కృతిక వేదిక రాష్ట్ర నాయకులు ఎంవి రమణ, లెనిన్, సాంస్కృతిక వేదిక నాయకులు, ప్రజా నాట్యమండలి నాయకులు పెద్దిరాజు, అసిస్ట్ మేలుకొలుపు సాంస్కృతిక బృందం నాయకులు గాయకులు వెంకటేశ్వరరావు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులు, రచయితలు, కవులు, ప్రజా సంఘాల నేతలు, సామాజిక దళిత, బహుజన సంఘాల నాయకులు, చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండేపోగు క్రాంతి, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పత్తిపాటి కోటి, స్నేహితులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జలజీవన్ మిషన్ కార్యక్రమం క్రింద పనుల పురోగతిలో పల్నాడు జిల్లాను ముందంజలో ఉంచేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. మంగళవారం నరసరావు పేట కలెక్టర్ కార్యాలయములో గ్రామీణ నీటిసరఫరా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల జీవన్ మిషన్ క్రింద జిల్లలో మొట్ట రెండు విడతలుగా 1055 పనులు మంజూరు అయ్యాయని అందులో 300పనులు మాత్రమే పురోగోతిలో ఉన్నాయని, అందులో 178 పనులు పూర్తి కాగా, 88 పనులు వివిధ దశలలో ఉన్నాయని, 34 ఇంకా మొదలు కాలేదన్నారు. మొదలు కాని పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. నియోజిక వర్గాల వారీగా పనుల పురోగతిని గ్రామీణ నీటిపారుదల శాఖ డి.ఈ లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 755 పనులను ప్రణాలికా బద్దంగా వ్యవహరించి సరైన యాక్షన్ ప్లాన్‌తో పనులు మొదలుపెట్టేలా చూడాలన్నారు. బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్లోడ్ చేసి అవసరమైన చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. సంబంధిత డి.ఈలు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి పనులు పురోగతిలోకి తీసుకురావాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చి సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ యస్.ఎ శ్రీ. సురేష్, డి.ఈ,లు, ఎ.ఈ లు తదితరలు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి: సమాజానికి వెలుగు చూపగలిగే శక్తి ఒక కళాకారుడికే ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అమరావతిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు జాస్తి సత్యమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం మానవ నిర్మాతలు కళాకారులని, అలాంటి కళాకా రులు నాటి సమాజంలో అర్ధాకలితో నిత్య దారిద్రంతో అలమటిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న కళాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కళాకారులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 3వేలను రూ.7వేలు చేయాలని, సామాజిక పెన్షన్ రూ.6వేల పెంచాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ సాంప్రదాయ సాంస్కృతిక రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, అర్హత కలిగిన కళాకారులకు గుర్తింపు కార్డులతో పాటు గతంలో పెండింగ్లో ఉన్న అప్లికేషన్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చెక్క భజన బృందాల్ని ప్రభుత్వం ఆదరించాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రీసాయినటరాజ నాట్యా మండలి అధ్యక్షులు పొదిలిమలేశ్వరరావు, కళాకారులు జి.పానయ్య, జి.రాజు, చిక్కాల ఉదయశేఖర్, ఆదినారాయణ, మాదాసు అంజనేయులు పాల్గొన్నారు.

పేదల ముంగిట ఆరోగ్య సేవలు

విశాలాంధ్ర-రెంటచింతల: నవరత్నాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు. జెట్టిపాలెం గ్రామం నందు ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపైన్‌లో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలందరికి వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ హాస్పిటల్‌కు ధీటుగా నాడు నేడు ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసే ప్రయత్నంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టినట్లు చౌడేశ్వరి అన్నారు. జేసీఎస్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ పథకం విజయవంతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, జెట్టిపాలెం గ్రామ సర్పంచ్ దావులూరి ఉదయకుమారి రమేష్, మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి,మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి,జేసీఎస్ మండల కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి,మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి,కుందూరు నరసింహారెడ్డి,మేకపోతుల కృష్ణారెడ్డి, బూరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కుందూరు పేరెడ్డి, మంగళ నాయక్, కొండా రామయ్య, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పలువురు వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర-దుర్గి: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం ద్వారా ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపిపి.యేచూరి. సునీత సాయి శంకర్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద అన్నారు. మండల పరిధిలోని ముటుకూరు సచివాలయం-2 కంచరగుంట్లలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష ఆనారోగ్యుల పాలిట వర ప్రదాయిణ అని తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీవో కె.సమతావాణి అన్నారు. ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.బి.శివరామకృష్ణ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ బీర్నీడి మాణిక్యం, గొంది నాసరయ్య, సెక్రటరీ శివశంకర్, వెంకటరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బెల్లంకొండ: విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక బెల్లంకొండలోని విద్యుత్ సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన తాటికొండ శ్రీనివాసరావు(29) పశువుల మేత కోసం తన పొలంలో గట్టుపై పచ్చి గడ్డి కోస్తూ విద్యుత్ శౌర్యాన్ని చేసేందుకు ఏర్పాటుచేసిన వైర్లతో ప్రమాదం జరగటంతో ప్రాణాలు విడిచి విగత జీవిగా మిగిలాడు. గడ్డి కోసం వెళ్ళిన వ్యక్తి రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకులాట ప్రారంభించారు. మంగళ వారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లుగా గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు, బంధువులకు, స్థానికులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిర్వహించేందుకు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు లైనులపై అధికారుల పర్యవేక్షణలోపంతో ఒక నిండు ప్రాణం బలైందని స్థానికులు మండిపడుతున్నారు. ఎస్సై అమీర్‌ను వివరణకోరగా మృతుడి భార్య నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ ఇంఛార్జి ఏఇ లక్ష్మణ్ నాయక్‌ని వివరణకోరగా ముళ్ళా శ్రీనివాసరావు వాడే వ్యవసాయ విద్యుత్ అక్రమ విద్యుత్ కనెక్షన్‌పై విచారణ జరిపి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

టీడీపీ ప్రభుత్వం ప్రజలందరి ఆకాంక్ష

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన పోయి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలందరి ఆకాంక్ష అని చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 21వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఐటిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. వీరికి తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు సంఘీభావం తెలి పారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని ఈపురు పాలెం, దేశాయిపేట పంచాయితీల్లో కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు.

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర - యద్దనపూడి : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని పలువురు టిడిపి నాయకులు ఆరోపించారు. మండలంలోని గన్నవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యలో భాగంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలకు వివరించారు. యద్దనపూడిలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్ల పనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు, రాయపాటి సీతయ్య, గుదే తారక రామారావు, సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, రాయుడు, పత్తిపాటి వేణు బాబు, సోమేపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈఎంటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లాలోని అరబిందో అత్యవసర 108 వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ పి.బాలకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. జీ.ఎన్.ఎం,బి.ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి.ఎస్సి నర్సింగ్, బి.ఫార్మసీ, డి.ఎం.ఎల్.టి కోర్సులు పూర్తి చేసిన వారు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.ఈ నెల 6వ తేదీ లోపు చీరాల ఏరియా ఆసుపత్రి లోని 108 కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు. వివరాలకు 8309530078 నెంబరును సంప్రదించాలన్నారు.

గన్నవరంలో కుక్కల స్వైర విహారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని రాత్రులందే కాక పగటిపూట కూడా పిల్లలు, పెద్దల వెంటపడుతూ భయానకంగా తయారవుతున్నవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం సాయంత్రం నుండి ఒక పిచ్చికుక్క మంగళవారం మధ్యాహ్నం వరకు పదిమందిని కరిచిందని అందులో మూడు సంవత్సరముల పిల్లల నుండి అరవై సంవత్సరముల పెద్దల వరకు ఉన్నారని, వారితో పాటు గ్రామంలోని సోమేపల్లి సుబ్బాయమ్మ అనే మహిళను తీవ్రంగా గాయ పరిచిందని వారికి వెంటనే ఇంజక్షన్లు చేయించడం జరిగిందని గ్రామ స్తులు తెలిపారు. వెంటనే ప్రభుత్వ ఆరోగ్యశాఖ వారు కలగజేసుకొని కుక్కల బారి నుండి ప్రజలను రక్షించాలన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరివారిపాలెంలో డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల నిర్వహించిన ఎన్. ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం ముగిసింది. వన మహోత్సవము చేపట్టి ఉసిరి, నేరేడు, చింత చెట్లను పాఠశాల ఆవరణలో నాటారు. ముగింపు సభలో వక్తలు మాట్లాడుతూ ఆడపిల్లల విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అని తెలిపారు. ఈ ప్రత్యేక శిబిరం ద్వారా వాలంటీర్స్ గ్రామ వాతావరణం, ప్రజల జీవనశైలి తెలుసుకున్నారు అని అన్నారు. ఎన్.ఎస్.ఎస్ ముఖ్య ఉద్దేశమైన నా కోసం కాదంటూ, మీ కోసం మేమంటూ అన్న వాక్యానికి వలంటీర్స్ న్యాయం చేశారన్నారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్ వి.వి సత్యనారాయణ, డాక్టర్ వి.శ్రీనివాసరావు, డాక్టర్ డి.డి.స్మిత్, ఎన్.ఎస్.ఎస్ అధికారులు డాక్టర్ విమల బీరా, డాక్టర్ బ్లెస్సి సాగర్, పీ.డి ఫణీంద్ర కుమార్, వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా మట్టిగుంట

విశాలాంధ్ర-టంగుటూరు : మాంటిసోరి పబ్లిక్ స్కూల్ నందు జరిగిన వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కౌన్సిలింగ్ సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా మట్టిగుంట మహే శ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి, ఎన్నికల పరిశీలికలుగా ఎంవి మహంకాళీశ్వరరావు (కృష్ణా జిల్లా అధ్యక్షులు) హాజరై ఎన్నికలు నిర్వహించి, ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ మట్టి గుంట మహేశ్వరరావు ఈ ఫెడరేషన్‌కి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండి ఎంతో కృషి చేశారని, తన కృషి మరువలేనిదని, అదే విధంగా నేడు అధ్యక్ష పదవి చేపట్టి, సంఘ అభివృద్ధికి తానెంతో కృషి చేస్తారని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల తమ వంతు కృషి చేస్తాడని తెలిపాడు. మహేశ్వరరావు మాట్లాడారు.

ఏడ్పించేవారు ఏడ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : ఏడ్పించేవారు ఏడ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి, తెలుగు రాష్ట్రాలలో క్విడ్ ప్రోకో సెల్ కంపెనీలు అనే పదాలను పరిచయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైసీపీ నిరంకుశ పాలనపట్ల అసహనంతో ఉన్నారని తెలిపారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు అక్రమ కేసులతో ప్రతిపక్షాలను ప్రజలను భయభ్రాంతులకు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళ్లడానికి టీడీపీ కారణమని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. 2004లో తండ్రి పాలన అడ్డం పెట్టుకొని అక్రమా ర్జనకు పాల్పడిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. రూ.45 వేల కోట్ల రూపాయల స్కాంచేసి 38 కేసుల్లో ముద్దాయి, 11 సిబిఐ,7 ఈడీ కేసుల్లో ఇరుక్కుని 16 నెలలు జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్తుడ అని అన్నారు. టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను తట్టుకోలేక ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ పైచాచిక ఆనందం పొందుతున్న సైకో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర విభజన అనంతరం నూతన రాజధాని నిర్మాణంతోపాటు, యువతకు బంగారు భవిష్యత్తును అందించాలని లక్ష్యంతో స్కిల్ డెవలప్మెంట్ తీసుకురావడం జరిగిందన్నారు. సుమారు 2.13 లక్షల మంది శిక్షణ పొందగా,72 వేల మంది మంచి స్థాయిలో సాఫ్ట్ వేర్‌లుగా ఉద్యోగాలు పొందారని చెప్పారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి కుట్రలు లేవనే విషయం వైసీపీ నాయకులకు తెలుసని అన్నారు. బందారు సత్యనారాయణ అరెస్టు బాధాకరమని, అక్రమంగా అరెస్టు చేశారని మండి పడ్డారు. కనీస పరిజ్ఞానం కూడా లేకుండా రాజ్యసభ సభ్యులు మాట్లాడటం హేయమన్నారు. వినాయక నిమజ్జనంలో ప్రభుత్వ వైఫల్యంతో ఇద్దరు యువకులు మరణించారన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నిమజ్జనం ఏర్పాట్లు సక్రమంగా చేశామన్నారు. పోలీసు రెవెన్యూ యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు.ఇవి ఏమీ లేకుండా ప్రభుత్వ వైఫల్యంతో ఇద్దరు యువకులు మరణిస్తే కమిషన్ తీసుకొని కేసును మూసేసే పరిస్థితి తీసుకువచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇప్ప టికైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో అరాచక ప్రభు త్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

జగనన్న సురక్ష అద్భుత పథకం

విశాలాంధ్ర - బల్లికురవ : నిరంతరం ప్రజాసేవకే పరితపించే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి మరో అద్భుతమైన పథకం ప్రవేశపెట్టారని శాపునెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా అనేక జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందన్నారు.పేదవాడికి వైద్యం భారం కాకూడదని సంకల్పంతో కార్పొరేట్ హాస్పిటల్‌కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. నెల రోజులపాటు ఆయా గ్రామాల్లో నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపులు ద్వారా ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాల న్నారు.ప్రజలకు అందిస్తున్న వైద్య పరీక్షల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. ఈ క్యాంపు ద్వారా 316 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించాగా వీరిలో 10 మందిని వైద్య పరీక్షల కోసం ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు చింతల పేరయ్య, మండల ప్రత్యేక అధికారి బాలసుబ్రమణ్యం, మల్లయ్యపాలెం గ్రామ సర్పంచి జూపల్లి రాఘవరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి,వైద్య అధికారులు రమిజ్ అహ్మద్, భారతి, సౌజన్య, వినీల్,మల్లాయపాలెం గ్రామం మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలక్రిష్ణ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ జగనన్న సురక్ష : ఎమ్మెల్సీ పోతుల సునీత

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని కొత్త పేట పంచాయతీ సచివాలయం 1 లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏపీ వైస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యులు పోతుల సునీత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్ గారు మ్యానిఫెస్టోలో పొందు పరిచిన అనేక పథకాలుతో పాటుగా రాష్ట్రములో పేదవారికీ ఉచిత వైద్యం కూడ ఉండాలి అని, సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని సాధనే లక్ష్యముగా ప్రతి ఇంటి గడపకు వైద్య సిబ్బంది వెళ్ళి కుటుంబ సభ్యులు ఆరోగ్య స్థితి గతులు గురించి వాకబు చేసి వైద్యం అందించాలి అని, బీపీ షుగర్ మరియు ఏడు రకాల వైద్య పరీక్షలు సమీపంలోని సచివాలయంలోనే వైద్య పరీక్షలు జరిపి తగు వైద్యం అందించాలన్నారు.రాష్ట్రము మొత్తం మీద 1 కోటి 60 లక్షలు మందికి వైద్యం అవసరం అని తెలుసు కున్న పిదప రాష్ట్రములోని 10,032 సచివాలయములు ద్వారా పూర్తిగా ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. క్లినిక్స్ శిబిరములు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరుకీ పూర్తిగా ఆరోగ్యంగా వుండే విధంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి అన్నారు. కావున ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకొని తగిన మందులు తీసుకోని వాడుతు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి అని అన్నారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, ఎఎంసి చైర్మన్ మార్పు గ్రేగోరి,సీనియర్ వైస్సార్సీపీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రావు, వి.సుబ్బారావు, బండ్ల బాబు, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, గుమ్మడి రత్న ప్రకాష్, డాక్టర్ బాలరాజు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి రక్ష ..జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని తహశీల్దార్ నెహ్రూ బాబు, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ అన్నారు. మంగళవారం మండలం లోని దిండి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల చెంతకే వైద్యం,ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అందరు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. గ్రామ సర్పంచ్ రాంబాబు, సిడిపిఓ అనసూయ, వైద్యులు నాగార్జున, బి.సాయి దీప్తి, ఎమ్.సుభాషిణి, సాయి అఖిల్ వర్మ,ఆర్.రమేష్ బాబు పాల్గొన్నారు.

నేడు బాపట్లలో ఎస్సీ కమిషన్ చైర్మన్ పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్సీ,ఎస్టీ కేసులను పరిష్కరించేందుకు ఎస్సీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ బాపట్లలోని అంబేద్కర్ భవనంలో జరిగే దళితుల ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు అని ఏఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక తెలిపారు. చార్వాక మట్లాడుతూ జిల్లాలో దళితులుపైన నిరంతరం దాడులు హత్యా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ,కలెక్టర్లలకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ దళిత బాధితులకు న్యాయం తగిన న్యాయం జరగడంలేదన్నారు. ఈ నేపథ్యంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్‌ని ఆహ్వానించడం జరిగిందన్నారు. జిల్లాలోని దళిత సంఘాల ప్రతినిధులు ఎస్సీ,ఎస్టీ కేసులుకు సంబంధించి దళితులు పెద్ద ఎత్తున పాల్గొని చైర్మన్‌కు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు.ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజున బాబు,బి.ఎస్.పి బాపట్ల జిల్లా కన్వీనర్ కాగిత కోటేశ్వరరావు,బాపట్ల అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు శరత్, ఏఎన్పిఎస్ నాయకులు కంచర్ల వెంకటగిరి, వీరస్వామి ఫౌండేషన్ చైర్మన్ గొర్రె ముచ్చు వందనం, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సెక్రెటరీ శ్రీకర్, జిల్లా ఎం.ర్పీ.ఎస్ నాయకులు కుమ్మరి శామ్యూలు పాల్గొన్నారు.

ముమ్మాటికి కక్ష సాధింపు చర్యే : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై ముమ్మాటికి ఇది కక్ష సాధింపు చర్యే అని టిడిపి ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. తెదేపా కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం మేము సైతం అని కమ్మ సామాజిక వర్గం నాయకులు,మహిళలు భారీగా పాల్గొని నల్ల కండువాలు వేసుకొని రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం న్యాయదేవత అలంకరణలో వున్న బాలికను ఆయన అభినందించారు. చంద్రబాబు నాయుడు గారు త్వరలోనే అవినీతి మచ్చలేని నాయకుడిగా బయటకు వస్తారన్నారు.ఈ అరాచక పాలనకు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్మ సామాజిక వర్గం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త తోట సాయి గుండె పోటుతో మృతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జనసేన కార్యకర్త తోట సాయి గుండె పోటుతొ మృతి చేందడం చాలా బాధకారం అని పలువురు విచారం వ్యక్తం చేసారు.సాయి లేనిలోటు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారు.సాయి మరణం జనసేన పార్టీ నాయకులకే కాదు,ఇతర పార్టీ నాయకులకు,జెర్సీ పాల వ్యాపారంలో తనదైన శైలిలో వ్యాపారం సాగిస్తూ అందరూ మనలను పొందుతూ ఉండేవాడు మంగళవారం అతను మరణ వార్త అందరిని కలచి వేసిందన్నారు.

ఎన్నికల యంత్రాలకు పటిష్ట భద్రత కల్పించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల కొరకు జిల్లాకు వచ్చిన యంత్రాలకు అధికారులు పటిష్ట భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.జిల్లాకు భారీగా ఎన్నికలకు సంబంధించిన యంత్రాలు రావడంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. గోడౌన్‌లో ఏర్పాట్లను ఆయన అడిగి తెలు సుకున్నారు. గోడౌన్ వెలుపల పోలీసుల రక్షణ వ్యవస్థను పరిశీలించారు. సిసి కెమెరాల పనితీరు అడిగి తెలుసు కున్నారు. వర్షం పడితే గోడౌన్‌లోకి వర్షం నీరు,చెమ్మ కూడా లోపలకి రావడానికి వీల్లేదని ఆయన ఆదేశించారు. వర్షాల సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల రక్షణ, వారి పనితీరుకు సంబంధించిన దస్త్రాలు, సిసి ఫుటేజ్‌లను పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించిన యంత్రాలకు కట్టుదిట్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడినప్పటికీ ఆరు నియోజకవర్గాలకు అవసరమైన యంత్రాలు జిల్లాకు వచ్చాయన్నారు.బ్యాలెట్ యూనిట్లు 4,620 యంత్రాలు రాగా, 4,620 వి.వి.ప్యాట్స్ యంత్రాలు, 4,200 కంట్రోల్ యూనిట్లు వచ్చాయన్నారు. యంత్రాలతో పాటు జిల్లాకు వచ్చిన భారత్ ఎలక్ట్రికల్ లిమిటెడ్ ఇంజినీర్లు 8మందితో ఆయన మాట్లాడారు.వచ్చిన యంత్రాలకు యాక్సెప్టెన్సీ టెస్ట్ ప్రొసీజర్ నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి ప్రక్రియ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో జరగాలన్నారు.అత్యంత పారదర్శకతతో విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుసరించి అధికారులు విధులు నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి పార్లమెంటు, అసెంబ్లీకి సంబం ధించిన యంత్రాలను వేర్వేరుగా భద్రపరచాలన్నారు. కలెక్టర్ వెంట బాపట్ల ఆర్డిఓ జి.రవీందర్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణ కాంత్, తహసిల్దార్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని

విశాలాంధ్ర-పామూరు : జగనన్న ఆరోగ్య పథకం పేదలకు వరమని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పామూరు ఒకటవ సచివాలయం పరిధిలో ప్రజలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం క్యాంపును వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లతో కలిసి సర్పంచ్ అల్లూరి రాగమ్మ ప్రారంభి ంచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి గంగసాని హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య బృందం ఇంటింటా తిరిగి రోగులను గుర్తించి క్యాంపులు ద్వారా ఉచిత మందులు పంపిణీ చేయడంతో వైద్యం ప్రజల వద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆవుల సురేష్, పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ చాంద్ భాషా (సెంట్రింగ్ బుజ్జి) పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మంగళవారం మండలంలోని ఖాజీపాలెంలోని డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అయన ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించా రన్నారు. పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు మరో సువర్ణాధ్యాయమని చెప్పారు.ప్రతి పేదవాడు అనారోగ్యం కారణంగా అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీలో ఎన్నో వేల రకాల జబ్బులకు వైద్యం చేసే విధంగా పథకాన్ని బలోపేత చేశారన్నారు.పేదవారు ఎలాంటి పరిస్థితుల్లోను అనారోగ్యం భారిన పడకూడదనే ఉద్దేశంతో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ అమల్లోకి తెచ్చారని చెప్పారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరాల్లో ఆరోగ్యానికి సంభందిం చిన వివిధ రకాల పరీక్షలు చేస్తారని చెప్పారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఉచితంగా మందులు అందిస్తారని అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా మెరుగైన చికిత్స, మందులు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో శేషమాంబ, డి.ఎల్.డి.ఓ సువార్త, ఈఓపిఆర్డి పద్మజ, చందోలు పి.ఎస్. సి వైద్యులు లీలా కాంత్, సిబ్బంది నరసిం హారావు, ప్రశాంతి, సిడిపిఓ శైలజ, అంగన్వాడి సూపర్వైజర్ అరుణకుమారి,ఎంఈఓ వెంకటేశ్వరరావు, మండల వైస్ ఎంపీపీ రామరాజు, సర్పంచ్ ప్రసన్న రాజు,మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ లీల శ్రీనివాస్‌రెడ్డి, దేవేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అభ్యంతరాలను పరిశీలిస్తాం

విశాలాంధ్ర - వేమూరు : ఓటర్ల జాబితా సవరణలపై వచ్చిన అభ్యంతరాలను నిశ్చితంగా పరిశీలిస్తామని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మోహనరావు తెలియజేశారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించడం జరిగిందన్నారు. జాబితాలో మృతి చెందిన ఓటర్లు,డబల్ ఎంట్రీలను నిశ్చితంగా పరిశీలించి అట్టి ఓటర్లను జాబితా నుంచి తొలగించడం జరిగిందని వివరించారు. తుది ఓటర్ జాబితాను ఈనెల 27న ప్రచురించడం జరుగుతుందని, ఇంకేమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. సమావేశంలో వైసిపి నాయకులు బొల్లి ముంత ఏడుకొండలు, ఎంపీపీ యెల్లమాటి మోహనరావు, టిడిపి నాయకులు దండే సుబ్బారావు, వాకా శేషుబాబు, ఎల్లారెడ్డి తహసీల్దార్లు డి.నాగరాజారావు, భట్టిప్రోలు తహసీల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల మరణాలకు కారకులను శిక్షించాలి

విశాలాంధ్ర - రేపల్లె : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని క్యాబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలని, రైతుల మరణాలకు కారకుడైన అతని కుమారుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం భట్టిప్రోలు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. రైతు సంఘాల సమాఖ్య నాయకులు మాట్లాడుతూ రైతు, కార్మిక నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతాంగ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, కె.రామస్వామి, ఏఐఎఫ్టీయు న్యూ జిల్లా నాయకులు మర్రివాడ వెంకటరావు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ, వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బందారు శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు మరుగుడు సత్యనారాయణ, జి.నాగరాజు, దీపాల సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్) నాయకులు సీతారామయ్య, కోటేశ్వరరావు, దొంతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం

విశాలాంధ్ర-అద్దంకి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును కృష్ణచైతన్య ప్రారంభించారు. ఈసందర్భముగా కృష్ణచైతన్య మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే ఉన్నతమైన ఆశయంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్,జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందస్తూ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ,కమీషనర్ శ్రీనివా సులు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రొటేరియన్ జాగర్లమూడి శివకుమారి సౌజన్యంతో మంగళవారం బీరువా, 5 కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీ కృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య,పాఠశాల హెచ్ఎం కె.అంజమ్మ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

నల్ల బెలూన్లతో నిరసన

విశాలాంధ్ర-అద్దంకి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు మంగళ వారానికి 21 రోజుకు చేరాయి. మంగళవారం బల్లికురవ మండల తెదేపా నేతలు దీక్షలలో కూర్చుని నల్ల బెలూన్లతో తమ నిరసన వ్యక్తం చేశారు.

భేషరతుగా బాబును విడుదల చేయాలి

విశాలాంధ్ర-మార్కాపురం : ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ కేవలం రాజకీయ కక్ష్యతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబును అరెస్ట్ చేసి జైల్లో వేశారని కావున ఇప్పటికైనా చంద్రబాబును భే షరతుగా విడుదల చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబుకు మేముసైతం జరుగుతున్న దీక్షలలో భాగంగా మంగళవారం దీక్షను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయం జగన్‌కు పట్టుకుందని అందువల్లనే రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులను చివరకు చంద్రబాబును కూడా అరెస్ట్ చేశారని విమర్శించారు. 14 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రజలకు విశిష్టమైన సేవలు అందించిన చంద్ర బాబు ఏరోజు కూడా ఒక్క తప్పు కూడా చేయలేదని ఆయన అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన చంద్రబాబును నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేదన్నారు.